

సీతారాముల కల్యాణంలో కాంగ్రెస్ నాయకుడు వెంగళరావు, టీపీసీసీ సభ్యుడు డా. సత్యం శ్రీరంగం, బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్





అంజయ్యనగర్‌లోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణంలో భక్తులు




వివేకానందనగర్‌లో... కార్పొరేటర్ రోజాదేవి


మూసాపేటలో... తూము శ్రావణ్‌కుమార్


ఫతేనగర్ డివిజన్‌లో... కార్పొరేటర్ సతీష్‌గౌడ్


బాలానగర్‌లోని దుర్గాదేవి ఆలయంలో..


లక్ష్మీనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణం




అక్షర పాఠశాలలో సీత, రామ, లక్ష్మణ వేషధారణలో చిన్నారులు

కల్యాణ వైభోగమే

శ్రీరాముడిని హిందువులు తమ ఆరాధ్య దైవంగా కొలుస్తారు. గురువారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి జోన్ పరిధిలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాలు కమిటీ సభ్యులు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచే పలు ప్రాంతాల్లో రామ్‌నవమి శోభాయాత్ర ప్రారంభమయ్యింది. సాయంత్రం మాడవీధుల్లో శ్రీసీతారామచంద్రస్వామి ఊరేగింపు కనులపండువగా నిర్వహించారు. వైభవంగా జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం

వేడుకగా శ్రీరామ నవమి

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- భక్తిశ్రద్ధలతో పూజలు


శ్రీసీతారాముల విగ్రహాలను కల్యాణానికి తీసుకెళ్తున్న కల్పతరువు ప్లాట్ ఓనర్స్


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద...


శ్రీసీతారాముల కల్యాణానికి వెళ్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్


కేపీహెచ్‌బీకాలనీలో... కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



అల్లాపూర్ డివిజన్, ఆంజనేయనగర్‌లో జరిగిన సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే కృష్ణారావు


పట్టువస్త్రాలను తీసుకొస్తున్న ఎమ్మెల్యే




ఆల్విన్‌కాలనీ, పాపిరెడ్డినగర్, హైదర్‌నగర్ డివిజన్‌లలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

క్లుప్తంగా

పాత భవనానికి మరమ్మతులు.. కూలిన ఇల్లు

పక్కింట్లో ఉండే ఓ మహిళకు గాయాలు

జీడిమెట్ల: పాత ఇల్లుకు మరమ్మతులు నిర్వహిస్తుండగా ఇల్లు కూలడంతో పక్కింట్లో ఉండే ఓ మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన వెంకటరామ్‌రెడ్డికి ఓ పాత ఇల్లు ఉంది అప్పట్లో దానిని పిల్లర్లు లేకుండానే నిర్మించారు. సదరు భవనాన్ని శివకుమార్ అనే వ్యక్తి కొనుగోలు చేశాడు. వారం రోజుల నుంచి సదరు భవనానికి శివకుమార్ మరమ్మతులు చేయిస్తున్నాడు.

◆ గురువారం సాయంత్రం భవనానికి మరమ్మతులు నిర్వహిస్తుండగా గోడలకు పగుళ్లు రావడాన్ని కార్మికులు గుర్తించి వారు బయటకు పరుగులు తీశారు. నిమిషాల వ్యవధిలోనే భవనం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో కూలిపోయింది. దీంతో పక్కనే ఉన్న ఇంటి ప్రహరీ కూలిపోయింది. ఈ ఘటనలో పక్కింట్లో ఉండే సోని(40)అనే మహిళ కాలికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. సదరు మహిళను వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఓ ఆస్పత్రికి తరలించారు. ముందుగానే ప్రమాదాన్ని గ్రహించిన కూలీలు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సన్మానం


జగద్గిరిగుట్ట నుంచి బచ్చన్నపేటకు 7 బస్సులు నడుపుతున్నందుకు గురువారం బచ్చన్నపేట సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామస్తులు కూకట్‌పల్లి డిపో మేనేజర్ ఇస్సాక్‌ను కలిసి సన్మానించారు.

– మూసాపేట

మహిళలు స్వయం ఉపాధి సాధించాలి

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఆకుల లలిత

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ, పీజేఆర్‌నగర్ ఫేజ్–2 లోని కమ్యూనిటీహాలులో తెలంగాణ ఉమెన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు నిర్వహించనున్నారు. ఈ మేరకు కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆకుల లలిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని గురువారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ... మహిళలకు వారికి నచ్చిన పనుల్లో శిక్షణ ఇచ్చి స్వశక్తితో ఎదిగేలా చూసి వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సంగారెడ్డి ప్రధాన రహదారిలో ఉన్న మహిళా ప్రాంగణంలో ఆసక్తి అర్హత ఉన్న మహిళలకు ఉచిత వసతి, భోజన సదుపాయాలతో వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్కడే నేర్చుకోవచ్చన్నారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా కార్యక్రమాలు చేపడుతున్న లలితను అభినందించారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, ఏంఓ సుగుణ, డాక్టర్ ప్రియదర్శిని, మధులత, రాజ్యలక్ష్మీ, నస్రీన్, సావిత్రి, స్వప్న, వరలక్ష్మి, సురేఖ, నాగరాజు, సుజాత, కావ్య, ఉమ, తులసి, సంధ్య, అజంతా, రమణమ్మ, ఎస్. పద్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ప్రారంభోత్సవం


మూసాపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని, ప్రారంభిస్తున్న, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


కేపీహెచ్‌బీకాలనీలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని, ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటాం


ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌ను సత్కరిస్తున్న వసతి నవ్య అపార్ట్‌మెంట్ వాసులు

రంగారెడ్డినగర్: ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ మారుతినగర్‌లోని వసతి నవ్య అపార్ట్‌మెంట్స్ వాసులు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు స్థానిక కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులు బిల్డర్ తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. 190 ఫ్లాట్లను విక్రయించిన బిల్డర్ పదేళ్లు గడుస్తున్నా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. రోడ్డు వ్యవహారం కోర్టులో ఉన్నందున ఎన్‌ఓసీ రాకపోవడంతో మంజీర నీటి సౌకర్యంలేక కష్టాలు పడుతున్నామన్నారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన వివేకానంద్ మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి ఎన్‌ఓసీ ఇప్పించడంతో పాటు మంజీర నీటి కనెక్షన్లు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్‌రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యస్థాపనకు కృషి చేస్తున్నాం

ఓల్డ్‌బోయిన్‌పల్లి చేరుకున్న విశారదన్ మహారాజ్ పాదయాత్ర

ఓల్డ్‌బోయిన్‌పల్లి: రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యస్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ పాదయాత్ర గురువారం ఓల్డ్ ఓయిన్‌పల్లికి చేరుకుంది. ఈ యాత్ర 9024 కిలోమీటర్లు 380 రోజులు పూర్తి చేసుకుని ఓల్డ్ బోయిన్‌పల్లికి చేరుకోవటంతో దళిత నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హస్మత్‌పేట్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బహుజనుల రాజ్యస్థాపన కోసమై చేస్తున్న పాదయాత్రలో ప్రజల నుంచి విశేష స్పందన చూసి ఆనందంగా ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు అందరు కలిసి రాజ్యస్థాపనకు కృషి చేయాలని కోరారు. మన బలం ఏమిటో నిరూపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 10వేల కిలోమీటర్ల మేర స్వరాజ్య పాదయాత్ర చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, జగదీష్ మాదిగ, ఎస్. రాజేందర్, బాల్ నరసింహ, మధుకర్, నరసింహ, దేవేందర్, ఎస్. కుమార్, ప్రదీప్, శశికళ , రోజా, పద్మక, పద్మలత, స్వాతి, రాజేష్, శేఖర్, కరుణాకర్, శివ, ప్రదీప్, అరుణ్, గణేష్, వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


ఓల్డ్ బోయిన్‌పల్లి చేరుకున్న డాక్టర్ విశారదన్ మహారాజ్ పాదయాత్ర

డివైడర్

- మోతీనగర్ ప్రధాన రోడ్డులో ధ్వంసమైనా పట్టించుకోని వైనం
- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- మరమ్మతులు చేపట్టాలని డిమాండ్



మోతీనగర్: మోతీనగర్ చౌరస్తా నుంచి హనుమాన్ దేవాలయం వరకు రోడ్డు మధ్యలో గతంలో డివైడర్‌ను నిర్మించారు. ఆ డివైడర్ ధ్వంసమై ప్రమాదాలకు నిలయంగా తయారైంది. డివైడర్ ఉన్నప్పుడు వాహనాలు సక్రమ పద్ధతిలో రాకపోకలు కొనసాగేవి. అంతేకాకుండా చెత్తాచెదారం డివైడర్ మధ్యలో పడేస్తుండటంతో దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతోంది. సుమారు రెండు దశాబ్దాల క్రితం డివైడర్‌ను నిర్మించారు. దాని నిర్వహణ పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు.

◆ ఈ డివైడర్ రెండు డివిజన్‌లైన మూసాపేట, అల్లాపూర్ డివిజన్‌ల మధ్య ఉండటంతో మరమ్మతులు చేసేందుకు సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవడం లేదు. తమ పరిధి కాదంటూ ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ పట్టించుకోవటం లేదు. అంతేకాకుండా డివైడర్లకు ఇరువైపులా చిరువ్యాపారులు తోపుడు బండ్లు ఏర్పాటు చేయటంతో రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది.

◆ గతంలో పలుమార్లు ధ్వంసమైన డివైడర్‌కు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. అసలే ప్రధాన రోడ్డు కావటంతో నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. హైటెక్ సిటీకి మార్గమధ్య దారి ఉండటంతో వాహనచోదకులు, పాదచారులు నిరంతరం రాకపోకలు కొనసాగిస్తుంటారు.

◆ ఆ రోడ్డు అసలే ఇరుకుగా ఉండటంతో పాటు డివైడర్ ధ్వంసం కావటంతో వాహనదారులు ఇష్టాను సారంగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ధ్వంసమైన రాళ్లు, మట్టి, చెత్తాచెదారం రోడ్డుపై పడటంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిధులు పక్కన పెట్టి వాహనాలు సక్రమంగా వెళ్లటానికి ధ్వంసమైన డివైడర్‌కు మరమ్మతులు చేపట్టాలి.


